## క్లుప్తంగా

### గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



వనపర్తి టౌన్: జిల్లా గ్రంథాలయానికి ఇంటర్, గ్రూప్స్, ఇంజినీరింగ్‌కు సంబంధించిన పుస్తకాలను చరణ్, జగదీశ్వర్ వితరణ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి.లక్ష్మయ్యకు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పాఠకులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకొని జాబ్స్, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు, తేజ, శంకర్, వెంకటేశ్వరమ్మ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



కొత్తకోట: పట్టణ కేంద్రంలోని మదీనా మజీద్ మైదానంలో కరాటే విద్యార్థులకు గాడ్స్ ఆస్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ పోటీల్లో 20మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఇంతియాజ్, జాఫర్, సాధిక్, హరీష్‌యాదవ్, మంజునాథ్, కురుమూర్తి, వడ్డె శివరాజ్, జాంగీర్ తదితరులు ఉన్నారు.

### దిగజారుడు మాటలు సరికాదు

కొత్తకోట రూరల్: దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్థాయి దిగజారి మాట్లాడటం సరికాదని కొత్తకోట పీఏసీఎస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రావుల సురేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 11న కానాయపల్లిలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రావుల సురేంద్రనాథ్‌రెడ్డిపై విమర్శలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఎమ్మెల్యే వెంట తిరిగి శంకరసముద్రంలో ముంపునకు గురైె కానాయపల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని అడిగినా న్యాయం చేయక పోవడంతో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశానన్నారు. కార్యక్రమంలో రాజేశ్వరమ్మ, లక్ష్మీనారాయణ, సిద్దయ్య, కరాటే శివ, ఇస్నునూరి రవి, కొత్తకోట శ్రీను, రాజు, అశోక్ తదితరులు ఉన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



పాన్‌గల్: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని ఐకేపీ సీసీలు నాగరాజు, స్వామి, ధనలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని అన్నారం, వెంగళాయిపల్లి, గోప్లాపూర్, మల్లాయిపల్లి, తెల్లరాళ్లపల్లితండాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో విక్రయించే ధాన్యానికి ఏ గ్రేడ్ రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చెల్లిస్తారని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూకం విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సభ్యులు అనిత, చంద్రకళ, శశికళ, రజిత, కల్పన, చిట్టెమ్మ, మమత, నీలమ్మ, రైతులు పాల్గొన్నారు.

### రోడ్డు గుంతలో ఇరుక్కున్న డీసీఎం

బిజినేపల్లి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో గురువారం ఓ డీసీఎం వాహనం రోడ్డు గుంతలో ఇరుక్కుపోయింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా టిప్పర్ల నుంచి ఒండ్రు మట్టిని తరలించడంతో రోడ్లు గుంతలమయంగా మారాయి. టిప్పర్ల బరువుకు రోడ్లు కుంగిపోతున్నాయని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.

### తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రజాప్రతినిధులు లేక బోసిపోయింది. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో సభకు హాజరు కాలేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశానికి రాకుండా గ్రామాల్లోనే ఉండిపోయారు. అధికారులు కూడా చేసేది ఏమి లేక 5 శాఖల అధికారులు నివేదికలు చదివి వెళ్లిపోయారు.

# సేంద్రియ ఎరువులు ఏవీ?



పాన్‌గల్ డంపింగ్‌యార్డు సమీపంలో చెత్తకు నిప్పుపెట్టిన దృశ్యం(ఫైల్)

- బూడిదవుతున్న తడి, పొడి చెత్త
- 28 జీపీలకు గాను కేవలం 9 జీపీల్లో తయారీ
- ప్రభుత్వ లక్ష్యం.. నిర్లక్ష్యం
- మిగతా జీపీలపై దృష్టి సారించాలంటున్న ప్రజలు

పాన్‌గల్: స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో పల్లెల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నారు. నివాసాల నుంచి చెత్తను సేకరించి ఉపాధి పథకంలో నిర్మించిన డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. డంపింగ్‌యార్డులో తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పొడి చెత్తలో లభించే ప్లాస్టిక్, ఇనుము, గాజు, కాగితాలు తదితర సామగ్రిని విభాగాల వారీగా వేరుచేస్తూ పంచాయతీలు అదనంగా ఆదాయ వనరులను సృష్టించుకోవాలని అధికారులు సూచించారు.

**సిబ్బంది లేక..**

ఇంట్లో నుంచి తీసుకొస్తున్న చెత్తను తడి, పొడిగా ప్రజలు వేరు చేయడం లేదు. ఊరంతా తిరిగి సేకరించిన వ్యర్థాలను ట్రాక్టర్లలో తీసుకెళ్లి డంపింగ్‌యార్డు సమీపంలో ఒకేచోట కుప్పలుగా పోసి తగలబెడుతున్నారు. సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో విభాగాల వారీగా వేరు చేసి డబ్బాల్లో వేయాలి. కానీ సరైన సిబ్బంది లేకపోవడం సమస్యగా మారుతుందని సర్పంచులు అంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తడి, పొడి చెత్త వర్గీకరణపై ప్రజలకు, పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించాల్సిన అవసరముంది.

**ఎరువుతో ప్రయోజనం**

చెత్తను వినియోగిస్తూ సేంద్రియ ఎరువుల తయారీపై దృష్టి సారిస్తేనే ప్రయోజనం కలుగనుంది. షెడ్‌లో తయారు చేస్తున్న ఎరువును గ్రామాల్లోని పల్లె ప్రకృతివనం, హరితహారంలో నాటిన మొక్కలకు వినియోగించుకోవాలి. మిగిలిన ఎరువును రైతులకు విక్రయించుకొని ఆదాయం పొందాలని అధికారులు సూచించారు. అందరూ పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులకు ఎరువుల తయారు విధానంపై ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. వానపాములను కొనుగోలు చేసి పంచాయతీలకు అందించి చేతులు దులుపుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎరువుల తయారీపై దృష్టి పెట్టలేదని తెలుస్తోంది.

**అవగాహన అవసరం..**



మండలంలోని అన్ని పంచాయతీల్లో సేంద్రియ ఎరువుల తయారీని ప్రారంభించాలి. తడి, పొడి చెత్తను వేరు, వేరుగా వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. అధికారులు పర్యవేక్షణ పెంచి మిగతా జీపీల్లో తయారు చేసేలా తగు చర్యలు తీసుకోవాలి. సేంద్రియ ఎరువుల తయారీతో రైతులకు మేలు జరుగుతుంది.

– నాగరాజునాయుడు, బుసిరెడ్డిపల్లి

**సిబ్బంది లేకనే సమస్య ..**



జీపీల్లో అవసరమైన సిబ్బంది లేకనే సేంద్రియ ఎరువుల తయారీ, తడి, పొడి చెత్త సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సిబ్బంది సమస్యతో పాటు ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ఒక కారణం.అదనపు సిబ్బందిని నియమించి, తడి, పొడి చెత్త వేరుగా ఇచ్చేలా, సేంద్రియ ఎరువుల ప్రయోజనం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన పెంచాలి.

– శాంతమ్మ, సర్పంచ్, తెల్లరాళ్లపల్లితండా

**కార్యదర్శులకు సూచించాం..**



గ్రామాల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ విధానంపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాం. ఎరువుల తయారు చేస్తూ హరితహారం మొక్కలకు వేయాలని సూచించాం. అన్ని గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీని ప్రారంభించేలా కార్యదర్శులకు సూచిస్తూ, పర్యవేక్షణ చేస్తూ తడి, పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువుల తయారీపై దృష్టి సారిస్తాం.

# అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం



కృష్ణాలో మాట్లాడుతున్న జలంధర్‌రెడ్డి

మక్తల్/మాగనూర్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం సత్యవార్, వడ్వట్ గ్రామాల్లో జలంధర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌తో రాష్ట్రానికి ఒరిగింది ఏమి లేదని, బీఆర్‌ఎస్ నాయకుల అవినీతి కట్టలు తెంచుకుందని ధ్వజమెత్తారు. బీజేపీ అధికారంలోకి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామన్నారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు దాదాపు 50 మంది జలంధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీ చేరారు.

**అండగా ఉంటాం..**

జలంధర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి పద్మజారెడ్డి మక్తల్ పట్టణంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిలారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి, ఈసరి నాగప్ప, కౌన్సిలర్లు కౌసల్య, అర్చన, భాస్కర్, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, రంగప్ప, తిమ్మప్ప, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి జలేందర్‌రెడ్డి, కొండయ్య కోరారు. గురువారం మండలంలోని టైరోడ్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొకల్ వెంకటేష్, సోమశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మజ్జిగ సురేష్, నల్లె నర్సప్ప, రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్లు మహేశ్వరి, నాగలక్ష్మి కోరారు. గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీతోపాటు మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఆనంద్, చిన్ననర్సింహ, విష్ణురెడ్డి, నాగేందర్‌రెడ్డి, కొండపురం రాము, కుర్ని ఉదయ్, గాడి శేషు, రఘుయాదవ్, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, అశోక్, లక్ష్మీనారాయణ, ఎల్లన్న, రాజు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



అక్షర

వనపర్తి టౌన్: హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి విజువల్ ఆర్ట్స్ టుడే డ్రాయింగ్ కాంపిటీషన్‌లో పట్టణానికి చెందిన చాణక్య పాఠశాల విద్యార్థిని ఎస్.అక్షర పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షాజు పాల్ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో గెలుపొంది, బుధవారం రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని పాఠశాలలో అక్షరను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 33 జిల్లాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థులు పాల్గొనగా వనపర్తి విద్యార్థినే జాతీయ స్థాయికి ఎంపికైందని, ఇది గర్వపడాల్సిన విషయమన్నారు. 9వ తరగతి చదువుతున్న అక్షర జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**ఒక్కచాన్స్ ఇవ్వండి**

గోపాల్‌పేట: ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిజాయితీగా పనిచేస్తామని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అరవింద్‌రెడ్డి, అరుణ్, స్వాతి, మాధవరెడ్డి, వెంకటేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి అనుజ్ఞారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేందర్‌గౌడ్, గౌని వేమారెడ్డి, వెంకట్రాంరెడ్డి, భగవంతుయాదవ్, కంచె ఆంజనేయులు పాల్గొన్నారు.

**మోసపూరిత మాటలు నమ్మొద్దు..**

ఆత్మకూర్: కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుమ్మక్కు అయ్యారని మాయ మాటలు చెప్పి ఓట్లు దోచుకునేందుకు వస్తారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి, విజయభాస్కర్‌రెడ్డి, బంగారుశ్రీను, శివరంజని, కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

పెబ్బేరు రూరల్: మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన మసికొండ ఆంజనేయులు ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎన్నికల సన్వయకర్త వంగూర్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు స్థానిక నాయకులు గురువారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, బాపురెడ్డి, నసీరుద్దీన్, గాండ్ల రవి, ఆంజనేయులు, లక్ష్మణ్, వీరశేఖర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా..



ఊట్కూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో వాకిటి శ్రీహరి

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కోరారు. గురువారం మండలంలోని మాద్వారస్, పంచలింగాల, ఊట్కూర్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ, సీతాదయాకర్‌రెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా ఆయన సతీమణి వాకిటి లలిత ఇంటింటి ప్రచారం చేశారు. గోపాల్‌రెడ్డి, శ్రీహరి, మధు, గణేష్‌కుమార్, రవికుమార్ ఉన్నారు.

ఊట్కూర్: మండలంలో గురువారం బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఎల్కోటి నారాయణరెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, బస్వరాజ్, అబ్దుల్ రహిమాన్, ఖాజీ మైనోద్దీన్, కృష్ణార్జున్‌రెడ్డి, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: మక్తల్ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని కోరుతూ గురువారం పట్టణంలో నాల్గో వార్డులో డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, జుబేర్ అహ్మద్, ప్రకాష్, శ్యాం పాల్గొన్నారు.

ఆత్మకూర్: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారెంటీల అమలు పక్కాగా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తులసీరాజ్ అన్నారు. గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీ, మండలంలో వాకిటి శ్రీహరికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పరమేష్, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా, విజయలక్ష్మి, గంగాధర్, వెంకటన్న, అజ్మత్, జుబేర్, రామకృష్ణ, ఈర్లదిన్నె శ్రీను ఉన్నారు.

కృష్ణా: కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి తనయుడు సిద్దార్థరెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, శివరాంరెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ‘రైతు సంక్షేమమే అజెండా’



పర్వతాపురంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



కందిరీగతండాలో వృద్ధురాలితో మాట్లాడుతున్న సింగిరెడ్డి వాసంతి

ఖిల్లాఘనపురం: ఆగమైన రాష్ట్రాన్ని దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని, వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లాఘనపురం మండలంలోని సల్కెలాపురం, మామిడిమాడ, పర్వతాపురం, అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, హీర్లతండా, అల్లమాయపల్లి, రోడ్డుమీదితండా, తిర్మలాయపల్లి, మొగులుకుంట తండా, కమాలోద్దీన్‌పూర్, అంతాయపల్లి, వెంకటాంపల్లి, గట్టుకాడిపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరు తీసుకొచ్చి బీడు పొలాల్లో సిరులు పండిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లతో అండగా నిలిచామని తెలిపారు. వలసల జిల్లాగా పేరున్న ఉమ్మడి పాలమూరు జిల్లాలో నేడు వలసలు తగ్గి మన వద్దకే ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, లక్ష్మారెడ్డి, రాళ్ల కృష్ణయ్య, రంగారెడ్డి, పురుషోత్తం, విక్రం, సర్పంచులు గిరమ్మ, నిర్మల, కృష్ణవేణి, శాంత, గోపాల్‌నాయక్, శేషయ్య, శాంతి బాయ్, ఇందిరా, ఉమ, శేఖర్‌రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పేదలకు సంక్షేమ పథకాలను అందించిన బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమని సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్రీ కోరారు. గురువారం వారు వనపర్తి మండలంలోని కందిరీగతండా, హామీయాతండా, ఎద్దులగేరి, నాగమ్మతండాలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తండాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాణిక్యం, రఘువర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చిట్యాల రాము, మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, తిరుపతయ్య, గోపాల్ నాయక్, పద్యనాయక్, శేఖర్ గోపాల్, గౌడ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మాట ఇస్తే నిలబెట్టుకుంటా’



జమ్మాపూర్‌లో పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



సూర్యనాయక్‌తండాలో పార్టీ చేరిన నాయకులతో బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెంట్లవెల్లి: తాను ఒకసారి మాట ఇస్తే తప్పకుండా వాటిని నిలబెట్టుకుంటా అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతా అనిఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లేశ్వరం, ఎంగంపల్లితండా, కొండూరు, తడకలతండా గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వేముకల్, ఎంగంపల్లి, మల్లేశ్వరం గ్రామాలకు రెండేళ్ల లోపే బ్రిడ్జి నిర్మాణం చేపట్టానని తెలిపారు. రూ.33 కోట్లతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను కొద్ది రోజుల క్రితమే ప్రారంభించామన్నారు. కృష్ణానది మధ్యలో ఉన్న పెద్ద గుట్టను త్వరలోనే ఐలాండ్‌గా మారుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు, గిరిజనులు, మహిళలతో కలిసి గిరిజన సాంప్రదాయంతో నృత్యం చేశారు.

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేస్తూ విజయం సాధించాలని నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్త రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 19వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు జన సమీకరణపై చర్చించారు. మునీరోద్దీన్, వెంకటయ్యనాయుడు, చంద్రశేఖర్‌నాయక్, తిరుపతయ్యసాగర్

**ఓటు ద్వారా జూపల్లికి గుణపాఠం చెప్పాలి**

కొల్లాపూర్ నియోజకవర్గాన్ని 19ఏళ్లు పాలించి ఎలాంటి అభివృద్ధి చేయని జూపల్లికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జమ్మాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు జ్యోతినందన్‌రెడ్డి, నాగరాజు, నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

కోడేరు: బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాపచెట్టు లాలు, మిద్దె రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు..**

మండలంలోని నార్యనాయక్ తండాకు చెందిన వార్డు సభ్యులు రాత్లావత్ చందు, రాజనాయక్, కృష్ణనాయక్, దేవ్లానాయక్ తదితరులు గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రఘువర్ధన్‌రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం గంట్రావ్‌పల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బాబురావు, అరవిందాచారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వైడింగ్ బాధితులను ఆదుకుంటాం



ప్రజలకు అభివాదం చేస్తున్న తూడి మేఘారెడ్డి

పెబ్బేరు రూరల్: పెబ్బేరులో రోడ్డు వైడింగ్‌లో ఇళ్లు, వ్యాపార సముదాయాలను కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి భరోసానిచ్చారు. గురువారం ఆయన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలసి పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇన్నాళ్లు బీఆర్‌ఎస్ పార్టీ కోసం కష్టపడిన నాయకులను నమ్మకుండా నిరంజన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే బాధ్యతలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. గౌరవించని వ్యక్తుల వద్ద ఉండే కంటే మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకునే నాయకుల చెంతకు రావాలని పిలుపునిచ్చారు. పెబ్బేరు పట్టణంలో రూ.కోట్లు విలువైన సంత భూమిని ఆక్రమించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వేణుగోపాలస్వామి పేరు మీద ఉన్న సంత స్థలాన్ని సెంటు భూమితో సహా తిరిగి ఆలయ కమిటీకి అప్పగిస్తామన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో బూడిదపాడు సర్పంచ్ భాగ్యమ్మ, వాహనాల యూనియన్ నాయకులు, తాపి మేస్త్రీలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, అక్కి శ్రీనివాస్‌గౌడ్, రాములు యాదవ్, వెంకటరమణ, సురేందర్‌గౌడ్, వెంకటేష్‌సాగర్, గొల్ల వెంకటయ్య, జగదీష్, శాంతామూర్తి, రాజశేఖర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.